


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | బుధవారం 24, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 175 | పేజీలు : 8 , వెల.2.00



# హైదరాబాద్ మెట్రో స్వాధీనం

విస్తరణకు గ్రీన్ సిగ్నల్.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్చలు సఫలం

ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం

సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్ (రైల్వే శాఖ), జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు భేటీ

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంత మయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి.

2 లో..





2

## 'నీట్' రాష్ట్రంలో అసమానతల్ని సృష్టిస్తోంది: సీఎం విజయ్

తమిళనాడు విద్యార్థుల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సీ.జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు.

## 'రేవంత్ అడిగారు.. నేను ఏర్పాటు చేశా'..

### ఎక్స్‌లో కిషన్ రెడ్డి పోస్ట్

2



ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి నిన్న(సోమవారం) కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, ఈరోజు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.



2

### తృణమూల్‌లో ఆధిపత్య పోరు..

## పార్టీపై పట్టు తనదేనన్న మమత

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అంతర్గత విభేదాలు బహిర్గత మవుతున్న తరుణంలో పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ తన ఆధిపత్యాన్ని చాటుకునేందుకు పావులు కదుపుతున్నారు.

### పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోం..

## రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ధ్వజం

2



సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (ఝతీఅంష్ట్ర ఝశీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారికి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు.

2



## ఒకే కుటుంబంలో ముగ్గురి దారుణ హత్య.. కుమార్తెతో పాటు ఆమె ప్రియుడే నిందితులు..!

నగరంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. ఆ కుటుంబంలోని వ్యక్తే ఈ హత్యలు చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. స్థానికంగా సంచలనం సృష్టించిన ఈ ఘటన సోమవారం కేఆర్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో సీగేహళ్లి, ధమానిక్ లేఅవుట్‌లోని సాయి గ్రీన్ అపార్ట్‌మెంట్‌లో జరిగింది.



2

## గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోండి..

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశారు.

### అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై

## మంత్రి సీతక్క సమీక్ష

2



గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈరోజు(మంగళవారం) జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు.

## హైదరాబాద్‌లో శాంతిభద్రతలకు కొదవలేకుండా చేశాం: కెటిఆర్

హైదరాబాద్:

కార్యకర్తలే పార్టీకి పునాది రాళ్లు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. అధికారంలేదని గోడలు దూకే అవకాశవాదులు కాదు కార్యకర్తలు అన్నారు. శేరింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్యకర్తలు గెలిపించిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి సంకలో కూర్చున్నాడని, పదేళ్లలో రూ. 9వేల కోట్లతో అభివృద్ధి చేశారని తమ ఎమ్మెల్యేనే చెప్పారని తెలియజేశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ కూడా..ఇది హైదరాబాదా. .న్యూయార్కా అనేలా అభివృద్ధి చేశామని, హైదరాబాద్ నగరంలో 10 లక్షల సిసి కెమెరాలు పెట్టుకున్నామని కెటిఆర్ పేర్కొన్నారు.



# హైదరాబాద్ మెట్రో స్వాధీనం

## విస్తరణకు గ్రీన్ సిగ్నల్.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్చలు సఫలం

### ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం

### సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్ (రైల్వే శాఖ), జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు భేటీ

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంత మయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి.

**40 నిమిషాల పాటు సంయుక్త సమావేశం..**

ఈరోజు (మంగళవారం) ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త



సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్ (రైల్వే శాఖ), జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు.

**కన్సల్టెంట్‌గా ఎంపిక.. విధివిధానాలు ఇవే..**

మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

ఫేజ్-1 వాల్యుయేషన్: ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ (వాల్యుయేషన్) రుణ సేకరణపై ాదీ×జూ్రూలా రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది.

ఫేజ్-2 నివేదిక: ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ప్రభుత్వాల నిర్ణయం: ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి.

**ప్రక్రియను వేగవంతం చేసేందుకు 'సమన్వయ కమిటీ'**

కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ (పీూడఖణ) ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ (ఖూ=) లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది.

# 'నీట్' రాష్ట్రంలో అసమానతల్ని సృష్టిస్తోంది: సీఎం విజయ్

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తమిళనాడు విద్యార్థుల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సీ.జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు.నీట్ వల్ల సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని సీఎం విజయ్ చెప్పుకొచ్చారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఈ పరీక్షను రద్దుచేసి, ఇంటర్ మార్కుల ఆధారంగా వైద్య సీట్లను కేటాయించాలని తమిళనాడు చాలా కాలంగా కోరుతోందని ఆయన గుర్తుచేశారు. హిందీ భాషపైనా స్పందిస్తూ.. తమిళం రాష్ట్ర భాషగా, ఇంగ్లీష్ అంతర్జాతీయ భాషగా సరిపోతాయని తన వైఖరిని స్పష్టం చేశారు విజయ్. మూడో భాషను బలవంతంగా రుద్దాల్సిన అవసరంలేదని, రెండు భాషల విధానమే కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

**విమర్శలపై..**

తమ పార్టీని విమర్శించే వారికి ఈ సందర్భంగా గట్టిగా సమాధానమిచ్చారు సీఎం విజయ్. ప్రజల మద్దతుతోనే తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. దీని వెనుక ఎన్నో కుట్రలు, సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. 'జనం గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులువు కాదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇక్కడకు వచ్చాం. అయినప్పటికీ కొందరు 'నటుడి పార్టీ' అనే విమర్శలు గుప్పిస్తున్నారు. వాటన్నింటినీ మేం పట్టించుకోం. మా రాజకీయాలు పారదర్శకంగా ఉంటాయ్' అని విజయ్ చెప్పుకొచ్చారు. అలాగే కుటుంబ రాజకీయాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా రాజకీయాలు ఒక్క కుటుంబం కోసమే కాదు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మాదే. అదే మా పాలన.. అదే మా లక్ష్యం' అని స్పష్టం చేశారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురి దారుణ హత్య..

## కుమార్తెతోపాటు ఆమె ప్రియుడే నిందితులు..!

బెంగళూరు, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నగరంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. ఆ కుటుంబంలోని వ్యక్తే ఈ హత్యలు చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. స్థానికంగా సంచలనం సృష్టించిన ఈ ఘటన సోమవారం కేఆర్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో సీగేహళ్లి, ధమానిక్ లేఅవుట్‌లోని సాయి గ్రీన్ అపార్ట్‌మెంట్‌లో జరిగింది. ఆ అపార్ట్‌మెంట్‌లో సోమసుందర్ (55), అతని భార్య ముత్తులక్ష్మి (48), పెద్ద కుమార్తె శ్వేతతో పాటు చిన్న కుమార్తె సుప్రియ (20) నివసిస్తున్నారు.ఆ దంపతులతోపాటు చిన్ని కుమార్తె సుప్రియ దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. సోమసుందర్ దంపతుల పెద్ద కుమార్తె శ్వేతతోపాటు ఆమె ప్రియుడు కెన్నెత్ ఈ హత్యలు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.కొన్నాళ్లుగా కెన్నెత్‌తో శ్వేత సహజీవనం చేస్తోంది. ఈ విషయం తల్లిదండ్రులకు తెలిసింది. దీనిని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. శ్వేత భారీగా అప్పులు చేసింది. దాంతో శ్వేతపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వారి మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకునేవని పోలీసులు దర్యాప్తులో వెల్లడి అయింది. ఈ కారణాంగానే వారిని వీరిద్దరు హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.సోమవారం శ్వేత, కెన్నెత్ ఇంటికి వచ్చారు. ఆ సమయంలో ముత్తులక్ష్మి ఒక్కరే ఇంట్లో ఉన్నారు. దీంతో వారి మధ్య వాగ్వివాదం జరిగింది. దాంతో కత్తితో ఆమెను హత్య చేశారు. అనంతరం నేలపై పడిన రక్తాన్ని వీరిద్దరు శుభ్రం చేశారు. ఆ తర్వాత తండ్రి సోమసుందర్‌తోపాటు సుప్రియ ఇంటికి వచ్చారు. వారిపై దాడి చేసి.. కత్తితో చంపేశారని పోలీసులు భావిస్తున్నారు. వారిని అరెస్ట్ చేస్తే.. అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని కేఆర్ పురం పోలీసులు చెబుతున్నారు.అయితే ఈ హత్యలు పక్కా ప్లాన్ ప్రకారమే చేశారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం శ్వేతతోపాటు కెన్నెత్ పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఈస్ట్ పాయింట్ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పోస్ట్‌మార్టం నివేదిక రావాల్సి ఉంది.

# 'రేవంత్ అడిగారు.. నేను ఏర్పాటు చేశా'..

## ఎక్స్‌లో కిషన్ రెడ్డి పోస్ట్

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి నిన్న(సోమవారం) కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, ఈరోజు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.



**కిషన్ రెడ్డి పోస్ట్...**

'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోం.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ధ్వజం

ఖమ్మం జిల్లా, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (ఝుతీఱంష్ర ఝుశీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి పేదల గూడు లాకుంటే ఊరుకోమని చెప్పామని అన్నారు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారికి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..**

ఖమ్మంలో జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే తానే పోరాడుతానని స్పష్టం చేశారు. తాను దగ్గరుండి ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని భరోసా కల్పించారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని అన్నారు. మరి ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఖమ్మం జర్నలిస్టులకు ఎందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని నిలదీశారు.

**రేవంత్‌రెడ్డి పాలనంత బ్లాక్‌మెయిల్..**

ఖమ్మంలో పేదల ఇళ్లు లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి తనకు హిట్లర్ ఆదర్శమని చెప్పి హైడ్రా పెట్టారని ఎద్దేవా చేశారు. ఆయనకు కళ్లు నెత్తికెక్కాయని.. అహంకారాన్ని ప్రదర్శించే వాళ్లే హిట్లర్‌ని ఆదర్శంగా తీసుకుంటారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి పాలనంత బ్లాక్‌మెయిల్ పాలన అయిపోయిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాలనలో కనీసం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని దుస్థితి ఉందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోండి..

## కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు తుమ్మల విజ్ఞప్తి

న్యూఢిల్లీ,

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం



వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు.అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

: గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈరోజు(మంగళవారం) జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు.ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు.పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెంపుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, గ్రామ స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# తృణమూల్‌లో అధిపత్య పోరు.. పార్టీపై పట్టు తనదేనన్న మమత

ఇంటర్నెట్ డెస్క్:

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అధికార తృణమూల్ కాంగ్రెస్(ు్వీజ)లో అంతర్గత విభేదాలు బహిర్గతమవుతున్న తరుణంలో పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ తన ఆధిపత్యాన్ని చాటుకునేందుకు పావులు కదుపుతున్నారు. తనను పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి అసమ్మతి వర్గం తొలగించిన మరుసటి రోజే కొత్త జాబితాను సిద్ధం చేశారు. నేషనల్ వర్కింగ్ కమిటీ పేరిట రూపొందించిన ఈ లిస్ట్‌ను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు.ఈ జాబితాలో మమతనే అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్(ూు్వీజ) ఛైర్‌పర్సన్‌గా చేర్చారు. దీంతో పార్టీపై ఇంకా తనకే పూర్తి అధికారాలున్నాయన్న సంకేతాన్ని దీదీ పంపినట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇదే సమయంలో రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం కోల్‌కతాలో సమావేశమై ప్రత్యామ్నాయ జాతీయ కార్యవర్గాన్ని ఏర్పాటుచేసింది. 30 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీయే అసలైన తృణమూల్ కాంగ్రెస్ అని ప్రకటించింది. ఇందులో అరూప్ రాయ్‌కు ఛైర్మన్ పదవి దక్కగా.. ఫిర్హాద్ హకీమ్, అరూప్ బిశ్వాస్ వంటి వారికి కీలక బాధ్యతలు దక్కాయి.ఇటీవలే కోల్‌కతా మేయర్ పదవికి రాజీనామా చేసిన ఫిర్హాద్ హకీమ్.. కొత్త ప్రభుత్వ పరిస్థితుల్లో సమర్థవంతంగా పనిచేయలేకపోతున్నానని వ్యాఖ్యానించారు. దీదీకి అత్యంత సన్నిహితులైన ఫిర్హాద్ హకీమ్, అరూప్ బిశ్వాస్ అసమ్మతి వర్గ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. తిరుగుబాటు వర్గం సమావేశం అనంతరం రితబ్రత బెనర్జీ మాట్లాడుతూ.. ప్రత్యేక సమావేశంలో ప్రతినిధుల ఏకగ్రీవ నిర్ణయంతో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నామన్నారు. త్వరలో జిల్లా కమిటీలు, వాని అధ్యక్షుల వివరాలనూ ప్రకటిస్తామని తెలిపారు. అయితే.. దీదీని పూర్తిగా పక్కనపెట్టే ఉద్దేశం తమకు లేదని, పార్టీకి మార్గదర్శకురాలిగా ఆమెనే కొనసాగించాలనుకుంటున్నట్టు చెప్పారు.ఇక పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పలువురు సీనియర్ నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది టీఎంసీ. నోటీసులు అందుకున్న వారిలో అరూప్ రాయ్, అరూప్ బిశ్వాస్, ఫిర్హాద్ హకీమ్, రతిన్ ఘోష్, జావేద్ ఖాన్, సబీనా యాస్మిన్ తదితరులు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పరిణామాలతో టీఎంసీలో నెలకున్న అంతర్గత విభేదాలు మరింత ముదురగా.. ఆ పార్టీ రాజకీయ భవిష్యత్తుపై చర్చలు జోరందుకున్నాయి.

# రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు

## రాజకీయం రంగు పులుముతున్న నేతలు

### ఫేక్ ప్రచారాలపై ఉద్యోగులు అప్రమత్తం కావాలి

### ప్రజల సమస్యల పరిష్కారంలో మానవీయకోణం ముఖ్యం

### ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు హెచ్చరిక

**అమరావతి,**




రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయని.. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. వివిధ ఘటనలకు కులమతాల రంగు పులుముతున్నారని.. వాటిని వివాదాస్పద అంశాలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌పై సమీక్షలో భాగంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులు, అధికారులను బద్నాం చేస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు అన్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పుదారి పడుతున్నారని వ్యాఖ్యానించారు. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారని, శిక్షలు కూడా పడుతున్నాయని చెప్పారు. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. తప్పుచేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడని హెచ్చరించారు. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంచ్ చేసేలోపు క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్కు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలన్నారు. పీజీఆర్ఎస్ అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదులను పరిష్కరించే దిశగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలన్నారు. వినూత్న ఆలోచనలతో పని చేసే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. పనితీరు ఆధారంగానే బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలతో వ్యవహరించే సమయంలో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. దీనివల్ల పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఉద్యోగులు తమ సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకోవాలని చెప్పారు. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనలను అదుపు చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని సీఎం పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పుదారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# సాయికృష్ణ లాకప్ డెత్ కేసును సీబీఐకి అప్పగించాలి

### స్వతంత్ర దర్యాప్తు సాగితేనే కూటమి ప్రభుత్వంపై నమ్మకం

### మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి డిమాండ్

**చిత్తూరు,**

సాయికృష్ణ లాకప్ డెత్ కేసును సీబీఐకి అప్పగించాలని వైసీపీ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి డిమాండ్ చేశారు. చిత్తూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నమ్మాలంటే ఈ కేసుపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని అన్నారు. సాయికృష్ణ నిజంగా నేరస్తుడే అయితే కోర్టులు శిక్షించి ఉండేవని నారాయణస్వామి పేర్కొన్నారు. టెర్రరిస్టులను ఎన్‌కౌంటర్ చేసిన సందర్భాల్లో కూడా వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తారని గుర్తు చేశారు. సాయికృష్ణ తల్లి తన కుమారుడు కనిపించడం లేదని ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని, అయితే ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమెను పిలిపించి మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని విమర్శించారు. తమిళనాడులో జరిగిన పోలీసుల లాకప్ డెత్ ఘటనలపై కోర్టులు తీవ్ర వ్యాఖ్యలు చేశాయని, అదే విధంగా సాయికృష్ణ కేసులో కూడా పూర్తి స్థాయి విచారణ జరగాలని నారాయణస్వామి కోరారు.. అలాగే క్రాంతికుమార్‌ను సీఐ నాగరాజ్ వేధించిన అంశాన్ని కూడా సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. రెడ్‌బుక్ పాలన వల్లే క్రాంతికుమార్, సాయికృష్ణ మృతికి కారణమైన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన ఆరోపించారు. హోంమంత్రి శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతలను విస్మరించి ముఖ్యమంత్రి చంద్రబాబు భజనకే పరిమితమయ్యారని విమర్శించారు. తిరుపతిలో మంత్రి లోకేష్ రెడ్‌బుక్ గురించి ప్రస్తావించిన తర్వాత పోలీసులు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపించారు. తనను రెడ్‌బుక్‌తో పాటు ఎన్ని పుస్తకాల ద్వారా ఇరికించేందుకు ప్రయత్నించినా తాను భయపడబోనని నారాయణస్వామి స్పష్టం చేశారు. తనపై అవినీతి ఆరోపణలు చేయలేమని గతంలో చంద్రబాబే చెప్పారని గుర్తు చేశారు. ఇక, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కూడా నారాయణస్వామి విమర్శలు గుప్పించారు. పవన్ సినిమా నటుడని, ఆయన ఎప్పుడు ఏమి మాట్లాడతారో ఆయనకే తెలియదని వ్యాఖ్యానించారు. ముందుగా కూటమి నాయకులపై ఉన్న క్రిమినల్ కేసులపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్‌ను కోరారు. మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కిలోకు రూ.4 మద్దతు ధర కూడా వైసీపీ చేపట్టిన పోరాటాల ఫలితమేనని నారాయణస్వామి అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం వైసీపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు వైసీపీ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి.

# రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

### యూరియా ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి

### వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక

**అమరావతి,**

రైతులను ఇబ్బంది పెడితే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కంపెనీలపై కూడా చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఖరీఫ్-2026 ఎరువుల లభ్యత, పంపిణీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీ, అసోషియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. యూరియా, డీఏపీతో కాంప్లెక్స్ ఎరువుల బలవంతపు విక్రయాలు ఆపాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులనే అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అవసరమైన మేర కన్నా అధిక ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని మంత్రి చెప్పారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎరువుల బుకింగ్ యాప్ నిర్వహణ సజావుగా ఉండాలన్నారు. నానో యూరియా ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సహజ వ్యవసాయంపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని తెలిపారు. సాధ్యమైనంత మేర రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని, అధిక ఎరువుల వినియోగంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు. ఎమ్ఆర్పీ ధరకే యూరియాను విక్రయించాలని, ఎమ్ఆర్పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లకు మంత్రి హెచ్చరిక జారీ చేశారు. యూరియా పక్కదారి పట్టకుండా ప్రత్యేక విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎరువుల బస్తాకు పూర్తి లెక్క ఉండాలన్నారు. గతంలోలా అక్రమాలు, ఇబ్బందులు సృష్టిస్తే ఉపేక్షించబోమని.. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపి

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల సృష్టే ధ్యేయంగా కృషి

### ఏపి రూపురేఖలు మార్చేలా చంద్రబాబు వేగంగా అడుగులు

### ఢిల్లీ సదస్సులో మంత్రి లోకేశ్ వెల్లడి

**న్యూఢిల్లీ**

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రధాన విజన్ అని లోకేష్ వెల్లడించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల సృష్టే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలూ శ్రమిస్తోందని చెప్పారు. ఢిల్లీ వేదికగా జరిగిన 'రిపబ్లిక్ టీవీ సమిట్ 2026'లో ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర రూపురేఖలను మార్చేందుకు అత్యంత వేగంగా అడుగులు వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఏపీ ఫార్ములాను అందిస్తోందని పేర్కొన్నారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత వేగంగా పనులు పూర్తి కావాలని కోరుకునే ఒక 'స్పీడ్ బాస్'. ఆయన వేగానికి తగ్గట్టుగానే యంత్రాంగం పనిచేస్తోంది. ప్రస్తుతం దేశంలోకి వస్తున్న మొత్తం విదేశీ పెట్టుబడులలో 25 శాతం వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తుండటం మా ప్రభుత్వ సమర్థతకు నిదర్శనం' అని లోకేష్ గర్వంగా ప్రకటించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులు, భూ కేటాయింపులు ఎంత వేగంగా జరుగుతున్నాయో వివరించడానికి మంత్రి కొన్ని ఉదాహరణలను ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రక్షణ ప్రాజెక్ట్ కోసం కేవలం 37 రోజుల్లోనే 600 ఎకరాల భూమిని సేకరించి అప్పగించాం. గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్ట్‌ను కేవలం 13 నెలల రికార్డు కాలంలోనే పట్టాలెక్కించి ప్రభుత్వ స్పీడ్‌ను నిరూపించాం. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కేవలం ప్రారంభం మాత్రమేనని, అమరావతి ఒక 'సెల్ఫ్-ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్' అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రూ. 60,000 కోట్ల నిధుల సమీకరణతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఇచ్చిన మాట ప్రకారం.. 2028 నాటికల్లా అమరావతి కోర్ క్యాపిటల్ భవనాలను సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ రాజకీయాల్లో ఏపీ ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ కూటమిలో ఏపీ నుంచి ఎక్కువ మంది ఎంపీలు ఉండటం వల్ల దేశ రాజధానిలో మన రాష్ట్ర గొంతు ఎంతో బలంగా వినబడుతోందని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్‌ను మూడు ప్రధాన ఆర్థిక హబ్‌లుగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి లోకేష్ వివరించారు. విశాఖపట్నం ఐటీ హబ్‌గా, అమరావతి నాలెడ్జ్ హబ్ గా, రాయలసీమ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారబోతున్నాయని అన్నారు. రాజకీయాల్లో మార్పుల గురించి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో స్పష్టమైన 'జనరేషన్ షిఫ్ట్' కనిపిస్తోందని లోకేష్ అన్నారు. తాము యువతకు పెద్దపీట వేస్తున్నామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 50 శాతం మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారేనని మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# టిటిడితో పాటు అన్ని దేవాలయాల్లో ప్రక్షాళన

### రెండేళ్లుగా వైదికంగా ముందుకు తీసుకెళ్ల ప్రయత్నం

### జగన్ పాలనలో ఆయాలను భ్రష్టు పట్టించారు

### దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**అమరావతి,**

దేవాలయాలు సమాజంలో భాగమని, అక్కడి కార్యక్రమాలు ప్రజల్లో భాగమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. టీటీడీతో పాటు అన్ని దేవాలయాలను ప్రక్షాళన చేయడంతో పాటు వైదికంగా ముందుకు తీసుకెళ్లడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి సూచనలు, సలహాలతో అత్యంత పవిత్రమైన ఆలోచనతో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఆధ్యాత్మిక, సనాతన పరిరక్షణ కేంద్రాలుగా అనేక ఆలయాలను తీసుకువచ్చామని తెలిపారు. రెండేళ్ల పాలన గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలనేది ముఖ్యమంత్రి అభిమతమని.. దానిలో భాగంగా వరుస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖలో రెండు సంవత్సరాల ప్రగతిపై ఆనం మాట్లాడుతూ.. 2019-24 మధ్య రాష్ట్రంలో విచ్ఛిన్నకరమైన వాతావరణం ఉందని విమర్శించారు. దేవాలయాలు సమాజంలో భాగమనే విషయాన్ని నాడు మర్చిపోయారని మండిపడ్డారు. 2024లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభించాలని భావించినప్పుడు అప్పటికే భక్తులు, హిందూ బంధువులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి శిరచ్ఛేదం, దుర్గమ్మ క్షేత్రంలో వెండిసింహాలు మాయం, అంతర్వేదిలో రథం దగ్ధం వంటి అనేక సంఘటనలు నాడు జరిగాయని గుర్తుచేశారు. నాడు ఆ ప్రభుత్వం కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాయం తక్కువ ఉన్న ఆలయాల్లో దీపం వెలిగించే పరిస్థితి నాడు లేదని.. దీంతో ఆయా ఆలయాల జీర్ణోద్ధరణకు ప్రతినెలా పదివేల రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. 692 ఆలయాల్లో పనులను ప్రారంభించామని.. కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు సమకూర్చుతున్నామని చెప్పారు. టీటీడీ సౌలభ్యంతో రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా భజన మందిరాలు నిర్మాణం చేయాలని నిర్ణయించామన్నారు. దేవాదాయ శాఖలో డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. మన మిత్రా వాట్సాప్ గ్రూప్ ద్వారా అనేక సేవలు దర్శనం, ప్రసాదాలు, వసతి కల్పన చేస్తున్నామన్నారు. అంతా ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేయడంతో భగవంతుడి పేరుతో చేసే మోసాలను చాలా వరకూ తగ్గించగలిగామని చెప్పారు. డిజిటల్ వ్యవస్థతో దేవాలయ సేవల పట్ల ప్రజలకు నమ్మకం మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చాక 970 ధర్మకర్తల మండలిలను నియమించామని తెలిపారు. 449 ఆలయాలకు పాలకమండలిని నియమించాలన్నారు. రాబోయే రోజుల్లో 65 ఆలయాల్లో అన్నప్రసాద



వితరణకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు చెప్పారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రి దేవాలయంలో నకిలీ టికెట్ల వ్యవహారంపై అంశంపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. గతంలో సమర్పించిన నివేదికలు పూర్తిస్థాయిలో లేవని భావిస్తున్నామని, అందుకే కొత్తగా విచారణ చేపట్టాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. తప్పు చేసిన అధికారులు, బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో ఆలయాల్లో జరిగిన అక్రమాలు, పరిపాలనా లోపాలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని అన్నారు. గతంలో నివేదికలు సమర్పించిన అధికారుల పాత్రపైనా విచారణ చేస్తామని పేర్కొన్నారు. దేవాదాయ శాఖకు చెందిన భూముల పరిరక్షణపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. గతంలో జమీందారులు, ఇనాందారులు ఆలయాల నిర్వహణ కోసం భూములను కేటాయించేవారని, ప్రస్తుతం అలాంటి ఇనాం భూములు వేల ఎకరాల మేర ఉన్నాయని తెలిపారు. జగన్ హయాంలో నిర్లక్ష్యం కారణంగా ఆలయాల ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిన సందర్భాలు ఉన్నాయని మంత్రి ఆనం ఆరోపించారు. ప్రస్తుతం అలాంటి భూములను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. దేవాదాయ శాఖ రికార్డుల ప్రకారం లక్షల ఎకరాల ఆస్తులు గుర్తించామని, భూముల వివాదాలకు సంబంధించిన సుమారు 2 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# పల్ల శ్రీనివాసరావుతో రాధాగాయత్రి తల్లి భేటీ

### కూతరు మరణంపై వివరణ..న్యాయం కోసం అభ్యర్థన

### అండగా ఉంటామని టిడిపి అధ్యక్షుడి హామీ

**విశాఖపట్నం,**

శాఖకు చెందిన టెకీ రాధా గాయత్రి మృతి కేసులో న్యాయం కోసం కుటుంబసభ్యులు పోరాడుతున్నారు. సోమవారం ఉదయం టీడీపీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రావును గాయత్రి తల్లి సత్యవతి కలిశారు. ఈ సందర్భంగా రాధా గాయత్రి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. తమకు న్యాయం చేయాలని, కూతురి మృతికి కారణమైన దోషులను శిక్షించాలని తల్లి, బంధువులు కోరారు. ఈ కేసు విషయంపై హోం మంత్రి వంగలపూడి అనితతో పల్లా శ్రీనివాస్ ఫోన్‌లో మాట్లాడారు. రాధా గాయత్రి హత్య కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారం అందిస్తామని పల్లా తెలిపారు. టెకీ గాయత్రి హత్య ముస్సోరిలో జరగటంతో కేసు తుది విచారణ హక్కు అక్కడి పోలీసులకే ఉంటుందన్నారు. రాధా గాయత్రి కుటుంబానికి అండగా ఉంటామని పల్లా శ్రీనివాస్ రావు హామీ ఇచ్చారు. భర్త శ్రీచరణ్‌తో కలిసి ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీకి వెళ్లిన గాయత్రి ఈనెల 14న అక్కడి హోమ్‌స్టేలో మృతిచెందిన విషయం తెలిసిందే. గాయత్రి ముక్కు నుంచి రక్తం వచ్చినట్లు గుర్తించిన ముస్సోరి పోలీసులు తొలుత అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు. అయితే గాయత్రి తండ్రి ఫిర్యాదుతో భర్త శ్రీచరణ్‌పై అక్కడి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కుటుంబసభ్యులను ఏపీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కేసు గురించి విన్నప్పుడు చాలా బాధ కలిగిందన్నారు. శ్రీచరణ్ సింహాచలం పరిధిలో ఒక లాడ్జిలో దిగినట్లు బంధువులు చెబుతున్నారు. కేసు నమోదైన వెంటనే ఇక్కడి నుంచి పరారైనట్లు తెలిసింది. ఇప్పటికే ముస్సోరీలో కేసు నమోదు చేశారని పల్లా తెలిపారు. మొదటినుంచి శ్రీచరణ్ సైకోలాగే ప్రవర్తిస్తున్నాడని మృతురాలి తల్లి సత్యవతి కన్నీరుమున్నీరయ్యారు. ఇబ్బందిపెడుతున్నట్లు వారం ముందే గాయత్రి చెప్పింది. మృతి చెందిన రోజు అర్ధరాత్రి దాటాక గాయత్రితో శ్రీచరణ్ సెల్ఫీ పెట్టాడు. ఎప్పుడూ ఏ సెల్ఫీ పెట్టని అతడు.. ఆ రోజు మాత్రం పెట్టాడు. మరుసటిరోజు ఉదయమే గాయత్రి మృతి చెందిందని, విమాన టికెట్ పంపాడని సత్యవతి మీడియాకు తెలిపారు. విజయనగరం జిల్లా మామిడిపల్లికి చెందిన రాధా గాయత్రికి గతేడాది నవంబర్‌లో విశాఖకు చెందిన శ్రీచరణ్‌తో వివాహమైంది. ఇద్దరూ కలిసి ఇటీవల విహారయాత్రకు వెళ్లగా.. ఉత్తరాఖండ్ లోని డెహ్రాదూన్‌లో ఆమె అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంగతి తెలిసిందే.

# సాయికృష్ణ కేసు నుంచి సుగాలీ ప్రీతి ఉదంతం వరకు

**అమరావతి,**

సాయికృష్ణ కేసు నుంచి సుగాలీ ప్రీతి ఉదంతం వరకు ప్రతి విషయంలోనూ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రజలను, బాధితులను మోసం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఒకవైపు ప్రభుత్వం సాయికృష్ణ కుటుంబాన్ని పిలిపించి న్యాయం చేస్తామని చెబుతుంటే.. మరోవైపు పవన్ కళ్యాణ్ ఏమో సాయికృష్ణను ఒక క్రిమినల్ అని మాట్లాడుతున్నారని అన్నారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ తీరుపై అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతిలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. అదే సమయంలో జనసేన నేత సామినేని ఉదయభాను సాయికృష్ణ తల్లిని ఓదార్చేందుకు వెళ్లి.. పవన్ కళ్యాణ్ పంపిస్తేనే వచ్చామని చెబుతున్నారు. అసలు పవన్ ఏం చెప్పాలను కుంటున్నారో ఆయనకే తెలియాలి అని అన్నారు. వైసిపి నేతలను తాటతీస్తామంటూ పవన్ చేస్తున్న వ్యాఖ్యలపై అంబటి మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇలా మాట్లాడొచ్చా? మీ ఎమ్మెల్యే పంతం నానాజీ భాష ఎలా ఉందో చూశారా? అసలు ఎవరు గూండాలు? పవన్ గారూ.. మీరు ఏడు జన్మలెత్తినా మమ్మల్ని ఏమీ చేయలేరు. మీ ఉడత ఊపులకు, సొల్లు కబుర్లకు ఇక్కడెవరూ భయపడరని స్పష్టం చేశారు. 'నేను హోంమంత్రిగా లేకపోవడం మీ అదృష్టం' అని పవన్ అనడం ద్వారా ప్రస్తుతం ఉన్న హోంమంత్రి సరిగ్గా పని చేయడం లేదని ఆయనే ఒప్పుకున్నట్లయిందని అంబటి ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని తాను సీఎం చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తున్నానని పేర్కొన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, ముంబై దాడుల నిందితుడు కసబ్‌ను కూడా చట్టప్రకారమే శిక్షించారని గుర్తు చేశారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# లోన్ యాప్‌ల మోసాలకు అప్రమత్తంగా ఉండాలి

## సంపాదకీయం...

### ఫిరాయింపుల చట్టానికి తూట్లు

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గంలో చేరేందుకు ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే వర్గానికి చెందిన ఆరుగురు లోక్‌సభ సభ్యులు ఎత్తులు వేయడం, భారత ప్రజాస్వామ్యంలో పెరుగుతున్నఆందోళనకర ధోరణిని మరోసారి వెలుగులోకి తెచ్చింది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద దీనిని చట్టబద్ధమైన 'విలీనం'గా చూపిస్తున్నప్పటికీ, వాస్తవానికి ఇది ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని క్రమంగా బలహీనపరుస్తూ, ప్రజలు ఇచ్చిన ఎన్నికల తీర్పును వక్రీకరిస్తున్న పెద్ద రాజకీయ ధోరణిలో భాగమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు పదవులు, ప్రయోజనాల కోసం పార్టీలు మారే సంస్కృతికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో 1985లో 52వ రాజ్యాంగ సవరణద్వారా ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చారు. 'ఆయా రామ్, గయా రామ్' రాజకీయాలకు చెక్‌పెట్టడమే దీని ప్రధాన ఉద్దేశం. ప్రజలు ఇచ్చిన తీర్పును, తాము గెలిచిన రాజకీయ పక్షాన్ని ప్రజాప్రతినిధులు మధ్యలో వమ్ముచేయకూడదన్న భావనతో ఈ చట్టం అమల్లోకి వచ్చింది. తరువాత 2003లో 91వ రాజ్యాంగ సవరణతో ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేశారు. అంతకుముందు మూడో వంతు సభ్యులు పార్టీ నుంచి విడిపోయినా అనర్హత నుంచి తప్పించుకునే అవకాశం ఉండేది. ఆ నిబంధనను తొలగించి, ఒకే మినహాయింపుగా 'విలీనం' నిబంధనను మాత్రమే ఉంచారు. శాసనసభ లేదా పార్లమెంటులో ఒక పార్టీకి చెందిన కనీసం మూడింట రెండు వంతుల మంది సభ్యులు మరో పార్టీలో విలీనం కావడానికి అంగీకరిస్తే, వారికి అనర్హత వర్తించదని ఈ నిబంధన చెబుతోంది. అయితే కాలక్రమంలో ఈ మినహాయింపే ప్రధాన మార్గంగా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యక్ష ఫిరాయింపుగా సాధ్యం కానిది, చాకచక్యంగా రూపకల్పన చేసిన 'విలీనం' ద్వారా సాధిస్తున్నారు. ఫలితంగా ప్రజాస్వామ్య స్థిరత్వాన్ని కాపాడేందుకు తెచ్చిన చట్టమే, ఇప్పుడు రాజకీయ అవకాశవాదానికి చట్టబద్ధత కల్పించే ఆయుధంగా మారుతోందనే అభిప్రాయం బలపడుతోంది. శివసేన పరిణామం ఒక్కటే కాదు. అంతకుముందు తృణమూల్ కాంగ్రెస్‌లో తిరుగుబాటు ప్రయత్నాలు, ఆమ్‌ఆద్మీ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుల బిజెపి వైపు మొగ్గు, మహారాష్ట్రలో శివసేన చీలిక, ఆ తర్వాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విభజన ఇలా అనేక ఉదాహరణలు కనిపించాయి. గోవా, అరుణాచల్‌ప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో కూడా ప్రజాప్రతినిధులు పార్టీ విధేయత మార్చుకోవడం వల్ల ప్రభుత్వాలు, శాసనసభల సంఖ్యాబలం మారిన సందర్భాలు ఉన్నాయి. వీటిని విడివిడిగా చూస్తే స్థానిక రాజకీయ పరిణామాల్లా కనిపించవచ్చు. కానీ మొత్తం దృశ్యాన్ని కలిపి చూస్తే ఒక స్పష్టమైన ధోరణి కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అదేంటంటే ప్రతిపక్ష పార్టీలను క్రమంగా బలహీనపరుస్తూ, ఫిరాయింపులద్వారా అధికార పక్ష ప్రభావాన్ని విస్తరించడం. ఎన్నికల ఫలితాలు ఏం చెప్పినా, ఆ తర్వాత జరిగే రాజకీయ ఇంజినీరింగ్ ద్వారా శాసనసభల గణాంకాలను మార్చడం ఇప్పుడు ప్రజాస్వామ్యానికి పెద్ద సవాలుగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విషయంలో రాజ్యాంగ, చట్టపరమైన ప్రశ్నలు ఇంకా పూర్తిగా తేలిపోలేదు. ముఖ్యంగా 2023లో శివసేన కేసులో అప్పటి ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు ఒక కీలక వ్యాఖ్య చేసింది. శాసనసభ లేదా పార్లమెంటులో ఉన్న సభ్యుల సంఖ్యాబలం మాత్రమే ఆధారంగా తీసుకుని 'విలీనం' జరిగిందని చెప్పలేమని కోర్టు స్పష్టం చేసింది. 'నిజమైన రాజకీయ పార్టీ' ఏది అన్న అంశాన్ని కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. పార్టీ రాజ్యాంగం, సంస్థాగత నిర్మాణం, అసలు పార్టీ గుర్తింపు వంటి అంశాలు ఇందులో కీలకమని నొక్కిచెప్పింది. సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం ఫిరాయింపులకు పాల్పడుతున్న వర్గాలు అనుసరిస్తున్న వ్యూహానికే సవాల్‌గా మారాయి.

### కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టే అప్పుల వలలో పడొద్దు : ఎడిటర్ లింగం రాజయ్య.




**అర్జున్ సమాచారం జూన్ 23 మంచిర్యాల ప్రతినిధి:**

అర్జున్ సమాచారం, మంచిర్యాల జిల్లా:లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకొని ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకోవద్దని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని అర్జున్ సమాచారం దినపత్రిక ఎడిటర్ లింగం రాజయ్య సూచించారు. తక్షణ అవసరాల కోసం సులభంగా రుణం లభిస్తుందనే ఆశతో చాలామంది లోన్ యాప్‌లను ఆశ్రయిస్తున్నారని, ఆ తర్వాత అధిక వడ్డీలు, అదనపు రుసుములు, వేధింపుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కొన్ని లోన్ యాప్‌లు వ్యక్తిగత వివరాలను సేకరించి మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయని, ఇలాంటి మోసపూరిత యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైతే బ్యాంకులు, సహకార సంఘాలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుంచే రుణాలు పొందాలని



సూచించారు.ఆదాయానికి మించి అప్పులు చేయడం కుటుంబ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని, అప్పు తీసుకునే ముందు తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు, మధ్యతరగతి కుటుంబాలు లోన్ యాప్‌ల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు అలవాటు ప్రతి కుటుంబాన్ని భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందుల నుంచి కాపాడగలవని లింగం రాజయ్య పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అవగాహన పెంచుకోవడం అవసరమని అన్నారు.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట





### 2027 వన్డే ప్రపంచకప్‌లో ఇషాన్ ఖాయం: గవాస్కర్

అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో 125 పరుగులతో చెలరేగిన వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసలు కురిపించారు. ప్రస్తుత ఫామ్ చూస్తుంటే వన్డే ప్రపంచకప్ 2027 కోసం ఇషాన్‌కు అప్పుడే దక్షిణాఫ్రికా వీసా దొరికినట్లు అనిపిస్తోందని, అతడిని జట్టు నుంచి తప్పించడం అసాధ్యమని గవాస్కర్ జోస్యం చెప్పారు. ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ సైతం ఇషాన్ బ్యాటింగ్ శైలిని కొనియాడాడు. టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ .. ఇటీవల దుమ్మురేపుతున్నాడు. ఐపీఎల్ 2025లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా తరఫున కమ్‌బ్యాక్ ఇచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. ప్రస్తుతం భారత జట్టులో కీలక ఆటగాడిగా మారిపోయాడు. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా పరుగుల వరద పారిస్తున్నాడు. తాజాగా అఫ్ఘానిస్థాన్‌తో రెండో వన్డేలో మెరుపు శతకంతో సత్తాచాటాడు. దీంతో జట్టు నుంచి అతడిని తప్పించలేని పరిస్థితి తీసుకొచ్చాడు. ఈ నేపథ్యంలో ఇదే విషయంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మాట్లాడారు. ఇషాన్ కిషన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు.

### ఐపీఎల్ 2027 షెడ్యూల్‌లో మార్పు!?

తీవ్రమైన ఎండలు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఐపీఎల్ 2027 షెడ్యూల్‌లో కీలక మార్పులు చేయాలని బీసీసీఐ భావిస్తోంది. టోర్నీని రెండు వారాలు ముందే, అంటే మార్చి 10 నుంచి మే 15 మధ్య నిర్వహించేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అయితే ఐపీఎల్ మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే ఆలోచన ప్రస్తుతానికి లేదని, అంతర్జాతీయ ద్వైపాక్షిక సిరీస్‌ల వల్ల రెండు నెలల విండోను విస్తరించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) షెడ్యూల్‌లో కీలక మార్పు చేయాలని భావిస్తోంది. 2027 సీజన్ నుంచి టోర్నమెంట్‌ను కాస్త ముందుగానే ప్రారంభించాలని యోచిస్తోంది. ఎండలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల వల్ల ఆటగాళ్లు, అభిమానులు ఇబ్బంది పడటంతో పాటు.. మ్యాచ్ నిర్వహణ కూడా కష్టంగా మారుతోందని బీసీసీఐ భావిస్తోందట. అందుకే కాస్త ముందుగానే సీజన్ ప్రారంభించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా అయితే మార్చి చివరి నుంచి మే చివరి వరకు ఉండే ఐపీఎల్ షెడ్యూల్ ఉంటుంది. ఐపీఎల్ 2026 షెడ్యూల్ సైతం.. మార్చి 28న మొదలై, మే 31 వరకు కొనసాగింది. దానిని ఇకపై మార్చి 10 నుంచి మే 15 మధ్యకు మార్చేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు సాగితే 2027 ఐపీఎల్ సీజన్.. మార్చి రెండో వారంలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది.దేశంలోని అనేక ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, రుతుపవనాల రాకకు ముందు కురిసే వర్షాల కారణంగా ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌లు ప్రభావితం అవుతున్నాయని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. "ఈ సంవత్సరం ఐపీఎల్ మార్చి 28న మొదలై మే 31 నాటికి ముగిసింది.




### కెనడా 6-0తో ఖతార్‌పై విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీలో కెనడా దుమ్ముదులిపింది. గ్రూప్-బిలో భాగంగా సొంత గడ్డపై జరిగిన వన్-సైడెడ్ మ్యాచ్‌లో కెనడా జట్టు 6-0 గోల్స్ తేడాతో ఖతార్‌ను చిత్తు చేసింది. ఫిఫా ప్రపంచకప్ సుదీర్ఘ చరిత్రలోనే కెనడా జట్టుకు ఇదే మొట్టమొదటి విజయం కావడం విశేషం. ప్రపంచకప్ మ్యాచ్‌లో ఒక ఆతిథ్య దేశం ఆరు గోల్స్ చేయడం 1978 తర్వాత ఇదే తొలిసారి. ఆ ఏడాది అర్జెంటీనా జట్టు పెరూపై 6-0తో గెలవగా, ఇన్నేళ్ల తర్వాత కెనడా ఆ రికార్డును సమం చేసింది.కెనడా స్టార్ స్ట్రైకర్ జొనాథన్ డేవిడ్ ఈ మ్యాచ్‌లో అదరగొట్టాడు. కెనడా తరఫున ప్రపంచకప్‌లో మొదటి హ్యాట్రిక్ సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. యూరప్, దక్షిణ అమెరికాయేతర దేశాల తరఫున ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో ఆటగాడిగా డేవిడ్ నిలిచాడు ఇంతకుముందు 1930లో అమెరికాకు చెందిన బెర్ట్ పటేనాడ్ ఈ ఘనత సాధించారు. మ్యాచ్ ఆరంభం నుంచే కెనడా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 16వ నిమిషంలోనే కైల్ లారిన్ గోల్ ఖాతా తెరిచి కెనడాకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత జొనాథన్ డేవిడ్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. కెనడా ఆటగాళ్ల దూకుడుకు తోడు ఖతార్ ఆటగాళ్ల క్రమశిక్షణా రాహిత్యం ఆ జట్టును మరింత దెబ్బతీసింది.



# ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారిన 2026 అంతర్జాతీయ యోగా దినోత్సవం

## ప్రధాని మోదీ నాయకత్వంలో రికార్డు స్థాయి భాగస్వామ్యం



ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అపూర్వమైన ప్రజా భాగస్వామ్యంతో ఒక ప్రపంచ ఉద్యమంగా రూపాంతరం చెందింది. ఈ ఏడాది ‘ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా’ అనే ప్రధాన ఇతివృత్తంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో గల చారిత్రాత్మక రెడ్ రోడ్‌లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో దాదాపు 35,000 మంది పాల్గొనగా, యోగాను ఒక జీవన విధానంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశంతో పాటు అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, ఈజిప్ట్ దేశాలలోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వరకు ప్రపంచవ్యాప్తంగా యోగా వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.దేశవ్యాప్తంగా అగ్రనాయకత్వం ఈ వేడుకల్లో భాగస్వామ్యమై దేశ ప్రజలను ఉత్తేజపరిచింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ లడఖ్‌లోని లేహ్‌లో జరిగిన యోగా ప్రదర్శనల్లో పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పార్లమెంట్ ప్రాంగణంలో పార్లమెంట్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాపరావు జాదవ్, ఆయుష్ కార్యదర్శి వైద్య రాజేష్ కొటేచా యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని పేర్కొంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలోని ఎర్రకోట, ఉత్తరాఖండ్‌లోని హర్ కీ పౌరి, ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయం, తెలంగాణలోని చార్మినార్, ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా వంటి చారిత్రాత్మక ప్రదేశాలలో ఈ వేడుకలు కన్నులపండువగా సాగాయి.ఈసారి నిర్వహించిన వినూత్న ప్రచారాలు మరియు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గంగోత్రి నుండి గంగాసాగర్ వరకు దాదాపు 2,525 కిలోమీటర్ల మేర ‘గంగోత్రి టు గంగాసాగర్’ యోగా యాత్రను నిర్వహించి నదీ పరివాహక ప్రాంత ప్రజల్లో అవగాహన కల్పించారు. కోల్‌కతాలో నిర్వహించిన 3,000 డ్రోన్ల మెగా షో యోగా గురువులకు ఘన నివాళులర్పించింది. రికార్డుల విషయానికి వస్తే, జూన్ 14న ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహించిన యూట్యూబ్ లైవ్ స్ట్రీమ్‌ను ఏకంగా 4,35,831 మంది వీక్షించడంతో ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించింది. అలాగే మహారాష్ట్రలోని బుల్దానాలో 5,000 మంది త్రికోణాసనం, కన్వా శాంతి వనంలో 6,000 మంది భుజంగాసనం వేసి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో 1,300 మంది సీనియర్ సిటిజన్లతో ‘వయో యోగ సంగమం’ నిర్వహించి వృద్ధాప్యంలో యోగా ప్రాముఖ్యతను చాటారు.

ప్రజల భాగస్వామ్యాన్ని నమోదు చేసే ‘యోగా సంగమం’ పోర్టల్ ద్వారా అద్భుతమైన గణాంకాలు నమోదయ్యాయి. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 780 జిల్లాల నుండి దాదాపు 3.07 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్ ద్వారా తమ భాగస్వామ్యాన్ని నమోదు చేసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా 7.64 లక్షల సంస్థలు ఈ ఉద్యమంలో చేరగా, అందులో పశ్చిమ బెంగాల్ 3.45 లక్షల సంస్థలతో అగ్రస్థానంలో నిలిచింది. రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సియాచిన్ గ్లేసియర్ నుండి కన్యాకుమారి వరకు, సముద్ర నౌకల పైన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో సైనిక సిబ్బంది యోగాసనాలు వేశారు. ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బంది లడఖ్‌లోని పాంగాంగ్ త్సో సరస్సు వద్ద 14,000 అడుగుల ఎత్తులో యోగా చేసి తమ మానసిక దృఢత్వాన్ని చాటారు. అలాగే దేశవ్యాప్తంగా 5,000 ప్రాంతాలలో 8.30 లక్షల మంది నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) కాడెట్లురి పాల్గొని దీనిని అతిపెద్ద యువజన యోగా ఉద్యమంగా మార్చారు. సంపూర్ణ ఆరోగ్యం, మానసిక సమతుల్యత సాధనలో భారతదేశ నాయకత్వాన్ని ఈ వేడుకలు మరోసారి ప్రపంచానికి చాటిచెప్పాయి.

# ఫ్యూచర్లో ‘నీట్’ రాసే అభ్యర్థులకు అలర్ట్.. ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన




దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ‘నీట్ (యూజీ)’ ప్రవేశ పరీక్షా విధానంలో కేంద్ర ప్రభుత్వం సమూల మార్పులు చేయబోతోంది. పేపర్ లీకేజీలు, అక్రమాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా వచ్చే ఏడాది అంటే 2027 నుంచి నీట్ పరీక్షను పూర్తిగా ఆన్లైన్ విధానంలో అంటే కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ మోడ్లో నిర్వహిస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

**రాధా కమిటీ’ సిఫార్సుల అమలు..**

పరీక్షల నిర్వహణలో పారదర్శకత, సంస్కరణల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాధా కమిటీ’ సిఫార్సుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లుగా మంత్రి ధర్మేద్ర ప్రధాన్ వెల్లడించారు. పరీక్షల భద్రతను పటిష్టం చేసేందుకు రాధా కమిటీ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానాన్ని సిఫార్సు చేసిందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి నీట్ను పూర్తిగా సీబీటీ విధానంలోనే నిర్వహించడానికి తాము సన్నద్ధమవుతున్నాయని అన్నారు. విద్యార్థులు ఇకపై ఈ ఆన్లైన్ విధానానికి అనుగుణంగానే తమ ప్రిపరేషనను సాగించాలని ఆయన సూచించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హెచ్చరించారు. మరోవైపు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపై ఆయన స్పందిస్తూ.. రాహుల్ గాంధీ విద్యార్థుల భవిష్యత్తును అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని, ఆయనకు ఆత్మన్యూనతా భావం ఉందంటూ ధర్మేంద్ర ప్రధాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పరిశుభ్రత పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై చర్యలు తప్పవు



వర్షాకాలంలో పరిశుభ్రత పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఆహార భద్రతా అధికారి విక్రమ్ హెచ్చరించారు. వాహక జనిత అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో మంగళవారం కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలను మూతలు లేకుండా నిల్వ చేయడం, అపరిశుభ్రమైన వంటశాలలు నిర్వహించడం, ఆహార తయారీ సిబ్బందికి ఆరోగ్య ధృవపత్రాలు లేకపోవడం, బ్లౌజులు, హెడ్ క్యాప్లు ధరించకపోవడం వంటి పలు లోపాలను గుర్తించారు. సంబంధిత యాజమాన్యాలు వెంటనే లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు వంటి వాహకాల ద్వారా వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున జిల్లాలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, ఇతర ఆహార వ్యాపార సంస్థలు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆహార భద్రతా అధికారి సూచించారు. పరిశుభ్రత కోసం పాటించాల్సిన నిబంధనలు వివరించారు. హోటల్, రెస్టారెంట్ నిబంధనలు వివరించారు. హోటల్, రెస్టారెంట్ పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలి,దోమలు, ఈగలు ఆహార పదార్థాల వద్దకు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, ఆహార పదార్థాలనుతప్పనిసరిగా మూతలతో భద్రపరచాలి, సురక్షితమైన,శుద్ధి చేసిన తాగునీటినే వినియోగించాలి, వంట, వడ్డన సిబ్బంది పరిశుభ్రమైన దుస్తులతో పాటు బ్లౌజులు, హెడ్ క్యాప్లు ధరించాలి, చెత్తను ప్రతిరోజూ మూత ఉన్న డస్ట్బిన్లలో సేకరించి సకాలంలో తొలగించాలని సూచించారు. నిర్దేశించిన ఆహార భద్రతా ప్రమాణాలను పాటించని సంస్థలపై ఆహార భద్రతా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రతా అధికారి విక్రమ్ హెచ్చరించారు.

# ప్రజల రక్షణే ధ్యేయం:జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమమే ధ్యేయంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉచిత అత్యవసర సహాయక సేవలపై విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ముఖ్యమైన సమాచార బోర్డును ఆవిష్కరించారు. మహిళా, శిశు , దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం 181, బాలల సంరక్షణకు 1098, అత్యవసర పోలీసు సేవల కొరకు 112, సైబర్ నేరాల నియంత్రణకు 1930 నంబర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటితో పాటు మాదకద్రవ్యాల విముక్తి కోసం 1908 లేదా 14446, దివ్యాంగుల సహాయార్థం 1800-572-8980, ట్రాన్స్‌జెండర్ల కోసం 155326 లేదా 14427 మరియు వృద్ధుల రక్షణ కొరకు 14567 వంటి ముఖ్యమైన ఉచిత సహాయక నంబర్ల వివరాలను ఈ బోర్డులో పొందుపరిచారు. ఈ అత్యవసర నంబర్ల సమాచారం సమాజంలో ప్రతి ఒక్కరికీ చేరేలా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టళ్లు, పోలీస్ స్టేషన్లు మరియు మున్సిపాలిటీలలో ఈ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇదే వేడుకలో భాగంగా, గతంలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులుగా ప్రదానం చేయడం కోసం ‘బేటీ బచావో బేటీ పడావో’ లోగోతో కూడిన ప్రత్యేక వాటర్ బాటిళ్లను కూడా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని లేదా కేటాయించిన ఉచిత సహాయక నంబర్లను సంప్రదించాలని సూచించారు. బాలికల విద్యాభివృద్ధికి, వారి రక్షణ మరియు సాధికారతకు సమాజంలోని అన్ని వర్గాల వారు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ విస్తృత అవగాహన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి పి. సురేష్ మోహన్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, సంక్షేమ శాఖ సిబ్బంది మరియు ఇతర జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయం.. మళ్లీ మెట్రో పట్టాలు ఎక్కాలంటే 2028లో కేసీఆర్ రావాల్సిందే : కేటీఆర్



రేవంత్ రెడ్డి ఎజెండా ఎప్పుడు ఒక్కటే ఉంటది. మెట్రో భూముల ఆయన ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కాం మాత్రం పక్కా ఉంటది. ఆయన కన్నంతా మెట్రో భూముల మీద పడ్డదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. లంకె బిందెల కోసం తిరుగుతా ఉన్నడు. మెట్రో దగ్గర 280 ఎకరాల విలువైన భూములున్నాయి. సుమారు రూ.30 వేల కోట్ల విలువ చేసే భూములు. ఆయన అన్నదమ్ములకో, బావమరిదులతో, అల్లుడికో కట్టబెట్టేందుకే ఆ 280 ఎకరాల విలువైన భూములపై కన్నేసిండు కాబట్టే ఇవాళ ఆ మెట్రోను స్వాధీనం చేసుకుని.. 14 వేల కోట్ల భారం ప్రజల మీద రుద్ది ఆ భూములను అమ్ముకొని తనకు కావాల్సిన వాళ్లకు కట్టబెట్టే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ఉన్నడని మండిపడ్డారు. చూడండి రాబోయే రోజుల్లో ఎవరికి అమ్ముతాడు.. ఎవరు కొంటారు. ఎట్లా అమ్ముతాడో చూస్తారన్నారు కేటీఆర్.కేసీఆర్ ప్రభుత్వం బ్రహ్మాండంగా 72 కిలోమీటర్ల మెట్రో కట్టింది. మెట్రోకు మొత్తం టెండర్ ప్రక్రియ పూర్తి చేసిందన్నారు కేటీఆర్. రాయదుర్గం మీ శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ఎయిర్‌పోర్ట్ దాకా పోతూ మధ్యలో రాజేంద్రనగర్ దగ్గర 3 స్టాపులు పెట్టి పట్ట ణం పెరుగుతున్నది.. ఇక్కడికెళ్లి అక్కడిదాకా ట్రాఫిక్ పెరుగుతుంది. మరి ఆ ట్రాఫిక్ సమస్య ఉండొద్దని చెప్పి 2023 జూన్–జులై ప్రాంతంలో టెండర్ పూర్తి చేసి మొత్తం మెట్రో రెడీగా కొబ్బరికాయలుకొట్టి మొదలుపెట్టినం. సీఎం రేవంత్ రెడ్డి రాగానే తీసుకున్న తుగ్లక్ నిర్ణయం ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు. ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎందుకు రద్దు చేస్తున్నవ్ నాయనా అంటే చెప్పడని కేటీఆర్ ఫైర్ అయ్యారు.మంగళవారం నాడు ఆ ఎయిర్‌పోర్ట్ మెట్రో కొనసాగి ఉంటే ఈ పాటికే పూర్తయి పోతుండే. రెండేళ్లలోనే పూర్తికావాలని షరతు పెట్టినం. అందులో లాండ్ అక్విజిషన్ కూడా లేదు. భూసేకరణ సమస్య కూడా లేదు. ఔటర్ రింగ్ రోడ్డును అంటుకొని బ్రహ్మాండంగా ఎయిర్‌పోర్ట్ దాకా మధ్యలో బుద్వేల్, నార్సింగిలో స్టాపులు పెట్టి ట్రాఫిక్ సమస్య తగ్గాలే.. హైదరాబాద్ పెరగాలే.. అనే ఉద్దేశంతో మనమొక నిర్ణయం తీసుకున్నామన్నారు. రెండున్నర ఏండ్లు అయిపోయిన తర్వాత ఇప్పుడు కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారు.. మళ్లీ మెట్రో పట్టాలు ఎక్కాలంటే 2028లో కేసీఆర్ రావాల్సిందేనన్నారు కేటీఆర్.

# వైవాహిక బంధాల బలోపేతానికి జాతీయ మహిళా కమిషన్ సరికొత్త చొరవ:విజయ రహాత్కర్

జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహాత్కర్ అధ్యక్షతన మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లు మరియు మ్యారేజ్ బ్యూరోల ప్రతినిధులతో ఒక ముఖ్యమైన సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివాహ బంధాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో తీసుకువచ్చిన ‘తేరే మేరే సప్నే -- ప్రీ మారిటల్ కమ్యూనికేషన్ సెంటర్’ (వివాహ ముందస్తు సంభాషణల కేంద్రం) అనే వినూత్న చొరవపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షురాలు విజయ రహాత్కర్ మాట్లాడుతూ,




వివాహం నిశ్చయమయ్యే ప్రక్రియలో మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లు మరియు మ్యారేజ్ బ్యూరోలే మొదటి అడుగని పేర్కొన్నారు. ఈ ప్రాథమిక స్థాయిలోనే యువతీ యువకులు పెళ్ళికి ముందు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం, ఒకరిపై ఒకరికి ఉన్న అంచనాలను పంచుకోవడం మరియు పరస్పర అవగాహనను పెంపొందించు కోవడం వంటి విషయాలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. వివాహానికి ముందే ఇటువంటి ఆరోగ్యకరమైన సంభాషణలు జరగడం వల్ల భవిష్యత్తులో అనేక వైవాహిక బంధాలు మరింత బలంగా మారతాయని, తద్వారా ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నం కాకుండా కాపాడుకోవచ్చని ఆమే స్పష్టం చేశారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం మొదటి దశ అత్యంత కీలకం: జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)–2026 కార్యక్రమంలో భాగంగా మొదటి దశ అత్యంత కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ఇంటింటి ఓటర్ల గణన (హౌస్–టు–హౌస్ ఎన్యుమరేషన్) ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారమ్‌ల ముద్రణ, పంపిణీ, శిక్షణ కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయని, అన్ని మండలాలకు అవసరమైన ఫారమ్‌లు మరియు ఓటరు జాబితాలను అందజేసినట్లు చెప్పారు. బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలకు అవసరమైన శిక్షణ కూడా పూర్తయిందని వెల్లడించారు.జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఈ ఇంటింటి కార్యక్రమంలో ప్రతి ఓటరికీ తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారమ్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా ఇంట్లో లేకపోతే కనీసం మూడు సార్లు వారి ఇంటిని సందర్శించి ఫారమ్ అందించే ప్రయత్నం చేయాలని, ఫారమ్ అందించినట్లు రశీదు లేదా తగిన ఆధారాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న అర్హులైన ఓటర్లకు ఈ దశలో ఎటువంటి సహాయక పత్రాలు అడగాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాను 2002 జాబితాతో మ్యాపింగ్ చేసి, వివరాలను ధృవీకరించి సంతకం తీసుకుంటే సరిపోతుందని తెలిపారు.

# గ్రామాభివృద్ధికి వేగం.. బాధిత కుటుంబానికి మంత్రి భరోసా:

## కోటపల్లి మండలంలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన!



**అర్జున్ సమాచారం జూన్ 23 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గం: రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. లింగన్నపేట, ఎదులబంధం, రొయ్యలపల్లి, అలుగామ, జనగామ గ్రామాల్లో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రహదారులు, మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలను కలుసుకొని స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఇటీవల ప్రాణహిత నదిలో పడి మృతి చెందిన వెంచపెల్లి గ్రామానికి చెందిన పబ్బా అజయ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎదులబంధం ఎంపీపీ పాఠశాలను సందర్శించిన మంత్రి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు అదనపు తరగతి గదుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సౌకర్యాల అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు కొత్త రేషన్ కార్డులు అందించలేదని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన కుటుంబాలకు నిరంతరంగా రేషన్ కార్డులు అందజేస్తోందన్నారు. ఇందిరమ్మ గృహాల పంపిణీతో పేద కుటుంబాల్లో ఆనందం నెలకొందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకంపై స్పందిస్తూ, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా అనేక ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు అందలేదని విమర్శించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూముల సర్వే వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 23:**

కాల్వ శ్రీరాంపూర్, ముత్తారం మండలాల్లో ప్రభుత్వ భూముల సర్వేను వేగవంతం చేసి, అర్హులైన పేదలకు గతంలో కేటాయించిన ప్రభుత్వ స్థలాలకు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎంపీడీవో, తహసీల్దార్ తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నంపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూముల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని, పెద్దంపేట గ్రామంలో గోదాం నిర్మాణం కోసం గుర్తించిన 10 ఎకరాల భూమికి సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి భూమిని ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు సూచించిన కలెక్టర్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద చేపట్టిన సీసీ రోడ్ల పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నరేగా నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, నరేగా పనులకు సంబంధించిన బిల్లులు త్వరలో విడుదల కానున్నందున పనులను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. అనంతరం ముత్తారం మండలంలోని ఓడేడు శివారులో వెంకటేశ్వర్లపల్లి గ్రామ పరిధిలో ఉన్న సీలింగ్ భూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భూముల స్థితిగతులను సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ డా. రాముడు, ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఇంచార్జ్ ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్య చికిత్స కోసం రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 23: మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన నీలం రవళికి అనారోగ్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైనట్లు వెల్లడించారు. పోతారం గ్రామానికి చెందిన నీలం రవళి (భర్త శ్రవణ్ కుమార్) ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల కోసం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆశ్రయించగా, వెంటనే స్పందించిన మంత్రి సీఎంఆర్ఎఫ్ ద్వారా



రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. మంత్రి క్యాంపు కార్యాలయం, హైదరాబాద్‌లో మంత్రి సహాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీని అందజేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# భీమారంలో 'యు-డైస్ ప్లస్'పై ప్రధానోపాధ్యాయులకు వర్క్‌షాప్:

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం , జూన్ 23:**





మంచిర్యాల జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు, భీమారం మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్‌సి), భీమారం లో యు-డైస్ ప్లస్‌ం ఆన్‌లైన్ నమోదు మరియు వివరాల నవీకరణపై కార్యశాల ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ అధ్యక్షత వహించి, ప్రభుత్వ, స్థానిక సంస్థలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ మరియు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యు-డైస్ ప్లస్‌ం నమోదు, విద్యార్థుల ఇంపోర్ట్, చైల్డ్ ట్రాకింగ్ మరియు డ్రాప్‌అవుట్ నివారణ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రీ-ప్రైమరీ నుండి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థి యు-డైస్ ప్లస్‌ం పోర్టల్‌లో నమోదు చేయబడాలని, పాఠశాల మారిన విద్యార్థులను సంబంధిత పాఠశాలల్లో తప్పనిసరిగా ఇంపోర్ట్ చేయాలని సూచించారు. అలాగే 100% ట్రాన్సిషన్ మరియు 0% డ్రాప్‌అవుట్ లక్ష్యంగా ప్రతి విద్యార్థి వివరాలు సక్రమంగా నమోదు చేయాలని కోరారు. వర్క్‌షాప్‌లో యు-డైస్ ప్లస్‌ం పోర్టల్‌లో విద్యార్థుల నమోదు, అప్‌డేషన్, చైల్డ్ ట్రాకింగ్, ఫారమ్-1 నిర్వహణ, పాఠశాల మారిన విద్యార్థుల వివరాల సమన్వయం తదితర అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు మరియు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అందరూ కృషి చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 23:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కలిసి కృషి చేయాలని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఎస్సై కొట్టే ప్రసాద్, సర్పంచులు జంగిలి పోచాలు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగు సత్యనారాయణ గౌడ్



అన్నారు. మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విశిష్టతను తెలియజేస్తూ సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ రూపొందించిన ప్రచార సీడీని కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సీడీకి ప్రముఖ మెజీషియన్, యాంకర్ మేజిక్ రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించగా, చంద్రపాల్ ఎడిటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరగడానికి ఉపాధ్యాయుల నాణ్యమైన బోధనతో పాటు ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ కృషి ప్రధాన కారణమని ప్రశంసించారు. ప్రస్తుతం కళాశాలలో 160 మంది నూతన విద్యార్థులు చేరినట్లు ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ తెలిపారు. తమ తమ గ్రామాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేలా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. కళాశాల విశిష్టతను ప్రజలకు చేరవేసే ఉద్దేశంతో ప్రచార సీడీని రూపొందించిన జబ్బార్ ఖాన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ సోహెల్, గుండారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి, వార్డు సభ్యులు దామెర దేవయ్య, మెరుగు కుమార్, పచ్చునూరి రాజ్‌కుమార్, అధ్యాపకులు జాలిగాం రమేష్, సంజీవ్, హేమచందర్, వంశీ, రూప, వసీం, వినోద్, మధుసూదన్, చిరంజీవి, లైబ్రేరియన్ నగేష్, మల్యాల మహేష్, పాల్గొన్నారు.

# ఓడేడు గ్రామ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌ను కోరిన సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 23: ముత్తారం మండలం ఓడేడు గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు గ్రామ ప్రజల తరపున సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి పలు సమస్యలను వినిపించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 402లో ఉన్న 62 ఎకరాల భూమిని స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హయాంలో సీలింగ్ భూమిగా ప్రకటించారని తెలిపారు. అయితే గత 15 ఏళ్లుగా కొందరు వ్యక్తులు అక్రమ పట్టాలు సృష్టించుకుని ఆ భూమిని సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. గ్రామంలోని నాయకపు వర్గానికి చెందిన సుమారు 40 గిరిజన కుటుంబాలు ఇప్పటికీ భూమిలేక కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని, సర్వే నంబర్ 402లోని భూమిని అర్హులైన గిరిజన కుటుంబాలకు కేటాయించి వ్యవసాయం ద్వారా జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. మాల్ పటేల్ నుంచి మానేరు వరకు, కాల్వపెల్లి పెద్దమ్మతల్లి గుడి వరకు ఉన్న నక్ష బాటను కొందరు ఆక్రమించడంతో రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వంటి వ్యవసాయ వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ విషయమై తహసీల్దార్, ఆర్డీఓలకు వినతిపత్రాలు అందజేసినా చర్యలు తీసుకోలేదని, నక్ష బాటను పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా వెంకటేశ్వరపల్లె ఆవాసంలో



నూతనంగా నిర్మించిన ఆర్అండ్‌బీ రహదారి ఇండ్ల స్థాయి కంటే ఎత్తుగా ఉండటంతో వర్షపు నీరు ఇండ్లలోకి చేరే ప్రమాదం ఉందని తెలిపారు. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి రహదారి ఇరువైపులా సీసీ డ్రైనేజీ నిర్మించి వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. గ్రామ ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం.. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: డీసీపీ బి. రామ్ రెడ్డి






**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 23:**

డ్రగ్స్ రహిత జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 22 నుంచి 26 వరకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కమాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి, ప్రత్యేకంగా "ఈగల్" విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యంతో పాటు కేంద్ర నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను వినియోగిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఇందుకోసం 100 లేదా 1908 నంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి "యాంటీ డ్రగ్ సోల్జర్"గా బాధ్యత తీసుకుని సమాజంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించాలని డీసీపీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీసీపీ అడిగిన ప్రశ్నకు స్పందించిన విద్యార్థులు డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందిస్తామని చేతులు ఎత్తి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన "యాంటీ డ్రగ్ సోల్జర్" సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులు ఫొటోలు దిగారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ ఎం. రమేష్ పిలుపునిచ్చారు.

## రేవంత్ కోరారు..కేంద్రమంత్రులను కలిసాం

### ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA





# విజయ్-త్రిష మధ్య దూరం పెరిగిందా ..

## బర్త్‌డే విషెస్ చెప్పకపోవడంతో

## కొత్త అనుమానాలు

కోలీవుడ్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన ఆన్‌స్క్రీన్ జోడీలలో దళపతి విజయ్, త్రిష జంటకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో కలిసి నటించిన వీరిద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అయితే గత కొంతకాలంగా వీరి వ్యక్తిగత బంధంపై కూడా సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు విజయ్ పుట్టినరోజు సందర్భంగా త్రిష మౌనం పాటించడం మరోసారి చర్చకు దారి తీసింది. గత కొన్ని సంవత్సరాలుగా విజయ్, త్రిషలు పలు కార్యక్రమాల్లో కలిసి కనిపించడం, ఒకరికి ఒకరు మద్దతుగా నిలవడం, వ్యక్తిగత వేడుకల్లో పాల్గొనడం వంటి అంశాలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. ఈ క్రమంలో వీరిద్దరి మధ్య స్నేహానికి మించిన బంధం ఉందంటూ సోషల్ మీడియాలో అనేక కథనాలు వెలువడ్డాయి.



# మెగాస్టార్ ఇంట్లో 'మా ఇంటి బంగారం' సందడి..

## సమంతకు చిరంజీవి దంపతుల ప్రత్యేక సత్కారం..

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. మూడు సంవత్సరాల విరామం తర్వాత సమంత చేసిన ఈ కమ్‌బ్యాక్ మూవీ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతోంది. ముఖ్యంగా లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం మొదటి మూడు రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిందనే వార్తలు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ చిత్రబృందాన్ని ప్రత్యేకంగా తమ నివాసానికి ఆహ్వానించడం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.మంచి సినిమాలను ఎప్పటికప్పుడు ప్రోత్సహించే చిరంజీవి తాజాగా 'మా ఇంటి బంగారం' చిత్ర విజయంపై స్పందించారు. దర్శకురాలు నందిని రెడ్డి, సమంత, రాజ్ నిడిమోరులను తన ఇంటికి ఆహ్వానించి చిత్ర విజయంపై అభినందనలు తెలిపారు.



# అతనికే అప్పగించండి!

సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే తారల్లో శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ ముందు వరుసలో ఉంటుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ముద్దుగుమ్మ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పింక్ కలర్ నైట్ సూట్‌లో ఉన్న ఓ ఫొటోని ఇన్‌స్టాలో పోస్ట్ చేసి, దాని కింద.. 'ఒకవేళ నేను తప్పిపోతే.. దయచేసి శిఖర్ పహారియాకు నన్ను అప్పగించండి' అంటూ ఓ చమత్కారమైన సందేశాన్ని పొందుపరిచింది జాన్వీ. ప్రస్తుతం ఈ పోస్ట్‌పై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'ఎంతో ముద్దుగా ఉంది' అంటూ ఒకరు కామెంట్ చేస్తే, 'రిలేషన్‌షిప్ గోల్స్' అంటూ మరొకరు అభినందించారు.


# కొత్తవారికి అవకాశాలు కల్పిస్తాం!

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) నిర్వహించిన 'టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2026' ప్రదానోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. టీఎఫ్‌సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యూరీ ఛైర్మన్, నటి ఇంద్రజ విజేతలకు అవార్డులను ప్రదానం చేశారు. శ్రీనుగాడి సైకిల్ స్టోరీ, సైబర్ స్లేవరీ, మాతృదేవోభవ షార్ట్ ఫిల్మ్‌లు వరుసగా ఉత్తమ, ద్వితీయ, తృతీయ చిత్రాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 12 ఏళ్లయిన సందర్భంగా ఈ అవార్డులను అందజేశామని అన్నారు.కేవలం 15రోజుల వ్యవధిలోనే ఈ కాంటెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించామని, 60కిపైగా ఎంట్రీలు వచ్చాయని, విజేతలకు ఇండస్ట్రీలో అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది మరింత భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, నగదు బహుమతుల్ని కూడా పెంచుతున్నామని ప్రతాని రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే గొప్ప లక్ష్యంతో ఆర్.కె.గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని, అద్భుతమైన స్పందన లభించిందని జ్యూరీ ఛైర్మన్ ఇంద్రజ ఆనందం వ్యక్తం చేసింది.

# 112వ చిత్రానికి ముహూర్తం ఖరారు

అగ్ర కథానాయకుడు బాలకృష్ణ వరుసగా సినిమాల్ని పట్టాలెక్కిస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 111వ సినిమా చిత్రీకరణ ఇటీవలే మొదలైంది. ముంబయి నేపథ్యంలో సాగే ఈ కథలో బాలకృష్ణ శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించబోతున్నారు.

ఇదిలావుండగా బాలకృష్ణ 112 చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంచలన కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అయింది.ఈ సినిమాను ఎస్‌ఎల్‌వీ సినిమాస్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని నిర్మించబోతున్నారు. ఈ చిత్రాన్ని ఈ నెల 25న ఏపీ రాజధాని అమరావతి సమీపంలోని వెంకటాయపాలెం టీటీడీ ఆలయంలో ఘనంగా ప్రారంభించబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో ప్రకటించనున్నారు.







# అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకు పోరుబాట!

**అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పణ.. జూలై 1 నుంచి నిరవధిక సమ్మెకు సన్నాహాలు:**



**అర్జున్ సమాచారం జూన్ 23 మంచిర్యాల ప్రతినిధి:**

జైపూర్ మండలం: అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. జూలై 1 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా సోమవారం జైపూర్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించడం, గౌరవప్రదమైన పదవీ విరమణ ప్రయోజనాలు అందించడం, వేతనాలు పెంచడం, పదోన్నతుల అవకాశాలు కల్పించడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి డిమాండ్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే జూలై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# చిన్న వానకే చెరువులా మారిన పోతారం ప్రధాన రహదారి



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 23**

ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన స్వల్ప వర్షానికే ప్రధాన రహదారి చెరువును తలపించేలా నీటితో నిండిపోయింది. గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడటంతో పాటు పాదచారులు కూడా అవస్థలు పడుతున్నారు. ప్రతి చిన్న వర్షానికే ఇదే పరిస్థితి నెలకొంటోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిపై నిలిచిన వర్షపు నీటిని తొలగించడంతో పాటు శాశ్వత పరిష్కారానికి తగిన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ముత్తారం రైతు వేదికలో విత్తన మేళా నిర్వహణ

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 23**

ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ డీలర్ల సహకారంతో విత్తన



మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటకు ప్రభుత్వం బోనస్ వర్తించే ఏడు రకాల విత్తనాలతో పాటు పత్తి, మిరప, కందులు, వివిధ కూరగాయల విత్తనాలను ప్రదర్శించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు విత్తన మేళాను సందర్శించి తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ సర్పంచ్ రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ అల్లరి యాదగిరి రావు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి రైతులకు నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.




# రైతు వేదికలో సన్న వరి విత్తనాల పంపిణీ ప్రారంభం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 23**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో వానాకాలం సీజన్ సందర్భంగా నిర్వహించిన విత్తన మేళా, రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్సిడీపై రైతులకు సన్న వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయరమణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా





ఉంటుందని, సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్ సన్న వడ్లకు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1,750 కోట్ల బోనస్ నిధులు కేటాయించగా, పెద్దపల్లి నియోజకవర్గ రైతుల ఖాతాల్లో రూ.88.40 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో సుల్తానాబాద్ మండలానికి రూ.16.12 కోట్లు, కాట్నపల్లి గ్రామానికి రూ.62.91 లక్షలు, నర్సయ్యపల్లికి రూ.25.75 లక్షలు, బొంతకుంటపల్లి రైతులకు రూ.33.15 లక్షలు బోనస్ అందినట్లు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం శాస్త్రీయంగా ఎంపిక చేసిన ఏడు రకాల సన్న వడ్లను ప్రోత్సహిస్తుంటే విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోలులో రైతులకు తగిన మద్దతు ఇవ్వడం లేదని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ నిపుణులు సూచించిన బీపీటీ (సాంబ మసూరి), తెలంగాణ సోనా, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కూనారం సన్నలు (1638), వరంగల్--4444 (సిద్ధి), కేఎన్ఎం--7715 రకాల సన్న వడ్లను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ రకాలకే ప్రభుత్వం పూర్తి బోనస్ అందిస్తుందని స్పష్టం చేశారు. అలాగే రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, గ్రామ సర్పంచ్, వ్యవసాయ అధికారులు, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేగంపేట పశువైద్య అధికారికి ఘన వీడ్కోలు సన్మానం



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 23**

రామగిరి మండలంలోని బేగంపేట ప్రాథమిక పశువైద్య కేంద్రంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన సత్యపు నారాయణ తుఫ్రాన్‌కు బదిలీ కావడంతో మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అడిషనల్ ఛార్జ్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డా. మరళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ నారాయణ తన సేవా కాలంలో పశుపోషకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నాణ్యమైన పశువైద్య సేవలు అందించడంతో పాటు శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యపు నారాయణ తనకు సహకరించిన అధికారులు, సిబ్బంది, పశుపోషకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందేల రేణుక కుమారస్వామి, వార్డు సభ్యులు, పశువైద్య శాఖ సిబ్బంది, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు పంపిని



**జగిత్యాల ప్రతినిధి ::జూన్ 23**

జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమంలో పాల్గొని,మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారితో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జగిత్యాల రైతుల పక్షాన వ్యవసాయం,సన్న వడ్ల సాగు పై సూచనలు,సలహాలు తెలిపి అనంతరం రైతులకు 100 శాతం సబ్సిడీ పై కంది చిరు సంచులను మరియు విత్తనాలు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆత్మా చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి ావిఎిి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి సర్పంచ్ లు గోడిసెల గంగాధర్ ,సంగేపు మహేష్, సైంటిస్ట్ విజయ్ భాస్కర్ ,మాజీ ఖఎిి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి పెండెం రాములు బాల ముకుందం ఉప సర్పంచ్ గంగాధర్ ాిాా తిరుపతి నాయక్ ాా వినీల ఖవశీ నాగరాజు, మంజుల ,మాజీ ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, సురేష్ ,సతీష్, శంకర్, గంగారెడ్డి,నారాయణ,మల్లేశం ,పంబాలరాము,శ్రీ దర్,మహేష్,శరత్ రావు, ప్రవీణ్ రావు,సాయి,రైతులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించాలి: జూలపల్లి సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 23: ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి ఉత్తమ మార్కులు, ర్యాంకులు సాధించాలని జూలపల్లి సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్ అన్నారు. మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు రూ.10 వేల విలువైన చూచిరాత, అభ్యాస పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందజేస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, భాషా ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీదేవి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# భీమారం రైతు వేదికలో ఘనంగా ప్రారంభమైన "సీడ్ మేళా" కార్యక్రమం


**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం , జూన్ 23:**

మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని భీమారం రైతు వేదికలో ఖరీఫ్ 2026-27 సాగు సీజన్‌కు సంబంధించి "సీడ్ మేళా" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ





కార్యక్రమానికి భీమారం గ్రామ సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్, భీమారం తహసీల్దార్ సదానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాల నాణ్యమైన బోనస్ వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ మాట్లాడుతూ, ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు సాగు వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఖరీఫ్ సీజన్‌ను విజయవంతం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) విశ్వం, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతికతలు, నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంలో ఉపయోగకరంగా నిలిచింది.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.